www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి :1 | సంచిక : 346 | శనివారం | 25 మే 2024



ఫైనల్లో హైదరాబాద్ 8 లో..



# తెలంగాణ అవతరణ వేడుకలకు ఈసీ ఓకే

**ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు**
**అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సీఎస్**

**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికిం ద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణ యించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించను న్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలం గాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మి నించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికా రులతో సవిరీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్

మిగతా 2 లో

## సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

- కాంగ్రెస్ హయాంలో పరాయి పాలన
- ప్రతీదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

3 లో..



# మేడిగడ్డకు సీఎం

- వచ్చే వారం పర్యటన
- డ్యామేజీ, పనుల పరిశీలన
- నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డను సందర్శించనున్నారు. వచ్చేవారం ఆయన పర్యటన ఉండనుంది. ఏ రోజున సీఎం విజిట్ చేస్తారనేది రెండు రోజుల్లో తెలియనుంది. ఈ టూర్‌లో భాగంగా ఏ మేరకు డ్యామేజ్ అయ్యింది, పనులకు ఎంతకాలం పడుతుందని అనేదానిపై ఓ అంచనాకు రానున్నారు. తాజాగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని ప్రధాన బ్యారేజ్ మేడిగడ్డ మరమ్మతులను వేగం చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం సచివాలయంలో సం స్థ ప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, సీడబ్ల్యూసీ

మిగతా 2 లో

## నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

2 లో..

6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్
58 నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలు



## ఇండియా కూటమి రిజర్వేషన్ల రద్దుకు యత్నం

- దేశాభివృద్ధికి పాటుపడేవారికి ఓటేయండి
- మేము ఎప్పుడూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఏడో దశ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు

2 లో..



## 400 సీట్లు ఎలా సాధ్యం

- అన్నింటా ఓడుతున్న బీజేపీ
- ఇండియా కూటమికే అనుకూల పరిస్థితులు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

2 లో..

## రైతులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తాం

- అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి
- మాయమాటలతో అధికారంలోకి కాంగ్రెస్
- ఖమ్మం పర్యటనలో హరీశ్ రావు

2 లో..

## కిషన్‌రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్యాసిస్తా
- ఆయనకూ వాజ్‌పేయ్ లాగా మంచి గుణాలు ఉన్నాయి
- ప్రధాని మోడీ ఎక్కడికెళ్తే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

2 లో..

## ఆర్ఆర్ టాక్స్ పేరుతో రూ.4వేల కోట్లు వసూలు

- ఆ డబ్బును రాహుల్ గాంధీకి పంపిస్తున్నారు
- ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేయడం అసాధ్యం
- ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు

2 లో..



## మోసపోతే గోస పడతాం

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి**
**నకిరేకల్ ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**నల్లగొండ, ప్రజానావ :** మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడిరట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్

మిగతా 3 లో

## అమిత్‌షాకు లైన్ క్లియర్ చేస్తున్న మోడీ

- అందుకోసం బీజేపీలో సీనియర్లకు మొండిచేయి
- ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

2 లో..



## ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

- జూన్ 27 నుంచి షురూ
- మూడు విడుతల్లో ప్రవేశాలు
- సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారుల సూచన

2 లో..



## ఎమ్మెల్సీ ఎన్నిక రోజు ఉద్యోగులకు స్పెషల్ లీవ్

**ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు**

**హైదరాబాద్, ప్రజానావ :** ఈనెల 27న ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రైవేటు ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేనందున తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు సీఈవో సూచించారు.

# మేడిగడ్డకు సీఎం

(మొదటిపేజీ తరువాయి)
ఇంజనీర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ పునరుద్ధరణ పనులపై ఇటీవల జాతీయ ఆనకట్టల భద్రత పర్యవేక్షణ సంస్థ ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా పనులు కొనసాగించాలని ఆదేశించారు. వర్షాలు వచ్చేలోగా తాత్కాలిక పనులను పూర్తి చేయాలని సూచన చేశారు. ముఖ్యంగా మేడిగడ్డ పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అదే సమయంలో అటు అన్నారం, సుందిళ్ల వద్ద పనులను చేపట్టాలన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని అధికారులను కోరారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చేవారం మేడిగడ్డ బ్యారేజ్‌ని సందర్శిస్తారని చెప్పుకొచ్చారు. ఇదిలా వుండగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు సూచనలు, సలహాలు అందించేందుకు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన కమిటీని నీరుపారుదల శాఖ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ నీటిపారుదల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఆయా ప్రాజెక్టులను సందర్శించి సమగ్ర అధ్యయనం చేశాక కమిషన్‌కు నివేదిక ఇవ్వనుంది. ఇదిలావుండగా మేడిగడ్డ బ్యారేజీ వద్ద మళ్లీ ప్రకంపనలు వచ్చాయి. కుంగిన ఏడో బ్లాకులోని 16వ నెంబరు గేటును ఎత్తడానికి నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నించారు. అయితే బ్యారేజీ కింద నుంచి భారీగా ధ్వనులు రావడంతో వెంటనే ఆ పనులను నిలిపివేశారు. అక్కడి సెన్సార్లు సైతం శబ్దాలను గుర్తించి అలర్ట్ చేశాయి. బ్యారేజీ ప్రమాదానికి లోనయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## ఇండియా కూటమి
# రిజర్వేషన్ల రద్దుకు యత్నం

- దేశాభివృద్ధికి పాటుపడేవారికి ఓటేయండి
- మేము ఎప్పుడూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఏడో దశ ప్రచారంలో ప్రధాని మోడీ పిలుపు



**సిమ్లా :** దేశాభివృద్ధికి పాటు పడే వారికే ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అభివృద్ధి జరగాలనుకునే వారు తప్పకుండా బీజేపీకి మద్దతు ఇస్తారని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో గతంతో పోల్చితే ఎక్కువ స్థానాల్లోనే బీజేపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ఎన్ని కుట్రలు చేసిన వారు అధికారంలోకి రావడం కలని ఎద్దేవా చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హిమాచల్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోవట్లేదు. వారికెప్పుడు వారసత్వ రాజకీయాలు, అవినీతి, అక్రమాలు చేయడంపైనే ధ్యాస ఉంటుంది. సిమ్లాకు రావడం నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికో ప్రధాని మారుతారు. కాంగ్రెస్ మతాలు, కులాల మధ్య చిచ్చు రేపి లబ్ది పొందాలని ప్రయత్నిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేసి మైనారిటీలకు ఇవ్వాలని చూస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో అలాగే చేయాలని ప్రయత్నించడంతో కోల్‌కతా హైకోర్టు దీదీ సర్కారుకు మొట్టికాయలు వేసింది. రిజర్వేషన్లను రద్దు చేయాలని ఇండియా కూటమి ప్రయత్నిస్తోంది. వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. రానున్న ఎన్నికల్లో బీజేపీకి అఖండ విజయాన్ని కట్టబెట్టాలని మోదీ ఓటర్లను కోరారు. ఆరో దశ లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ఆయా పార్టీల అధినేతలు ఏడో దశ ఎన్నికలపై దృష్టి పెట్టారు. దేశ వ్యాప్తంగా జూన్ 1న ఏడో దశ పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌లో మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయన ఇవాళే ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో మొత్తం 57,11,969 మంది ఓటర్లు ఉన్నారని ప్రధాన ఎన్నికల అధికారి మనీష్ గార్గ్ తెలిపారు. 2019లో 53,30,154 మంది ఉండగా 3,81,815 మంది ఓటర్లు పెరిగారని వెల్లడిరచారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలను కైవసం చేసుకున్న బీజేపీ ఈసారి అన్ని సీట్లల్లో పాగా వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలంగాణ అవతరణ
# వేడుకలకు ఈసీ ఓకే

(మొదటిపేజీ తరువాయి)
గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమ-రవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర పారంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇర-ువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# కిషన్‌రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా
- ఆయనకూ వాజ్‌పేయ్ లాగా మంచి గుణాలు ఉన్నాయి
- ప్రధాని మోడీ ఎక్కడికెళ్తే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య



**హైదరాబాద్, ప్రజానావ :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా కిషన్‌రెడ్డి మారారని పొగడ్తలు కురింపించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కిషన్ రెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్ రెడ్డికి లేదన్నారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్ రెడ్డి అన్నారన్నారు. ప్రభుత్వ పాలన నచ్చే 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారని చెప్పారు. దివంగత ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్ రెడ్డి అని కొనియాడారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పేయ్ లాగే కిషన్ రెడ్డికి వచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పినందుకు కిషన్ రెడ్డి మాటలు స్వాగతిస్తున్నామని.. అదే జరిగితే సన్మానిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ ఐనట్టున్నారు. ఐదేళ్లు సీఎం రేవంత్.. కాంగ్రెస్ ప్రభుత్వం సేఫ్. ప్రభుత్వాలను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లు. తెలంగాణ లో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా పడగొట్టే అవకాశం లేదు. బీజేపీ మళ్ళీ కేంద్రంలో అధికారంలోకి రాదని తేలిపోయింది. అందుకే రోజుకో భాషా.. రోజుకో వేషం మారుస్తున్నారు. కిషన్ రెడ్డి చాలా గొప్పవారు. అటల్ బీహార్ వాజ్ పాయ్ దారిలో నడుస్తున్నట్టు కనిపించింది. మంచి పని చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రశంసించే గుణం వాజ్‌పాయ్ ది. నిండు పార్లమెంట్ లో ఇందిరాగాంధీని దుర్గమాతతో పోల్చారు. 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు అంటే.. ఐదు నెలల కాంగ్రెస్ పాలన బాగుందని అర్థం. కాంగ్రెస్.. రాష్ట్రంలో మంచి పాలన ఉందని ప్రశంస మాకు మంచిదేనని ఆయన పేర్కొన్నారు.

## రైతులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తాం

- ఖమ్మం పర్యటనలో హరీశ్ రావు

**ఖమ్మం, ప్రజానావ :** అన్ని రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సన్నవడ్లు, దొడ్డు వడ్లని కాకుండా అన్నిరకాల వడ్లకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం జిల్లాలో రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. జీలుగు విత్తనాలు ఇవ్వడం లేదని హరీష్ రావుకు రైతులు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుల ఫోన్ నుంచి తల్లాడ ఏవోకు ఫోన్ చేసి మాట్లాడారు. రైతులకు జీలుగు విత్తనాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ ఏవోను హరీష్ రావు ప్రశ్నించారు. రైతులకు రేపటి నుంచి జీలుగు విత్తనాలు సరఫరా చేస్తామని ఏవో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తానన్న రు-ణమాఫీ నేటికీ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ధాన్యానికి ఇస్తానన్న బోనస్ నేటికీ అమలు కాలేదన్నారు.

# మోసపోతే గోస పడతాం

(మొదటిపేజీ తరువాయి)
విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల విరీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో రూ. 4 వేల కోట్లు వసూలు

**ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ప్రజానావ :** గత ఆరు నెలలుగా తెలంగాణలో రూ. 4 వేల కోట్లు అక్రమంగా వసూలు చేసి, రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. పరకాలలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "సాక్షాత్తూ దేశ ప్రధానమంత్రే ఈ గడ్డ మీదకు వచ్చి ఈ ప్రభుత్వం డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని చెప్పాడంటే ఆలోచించండి. ప్రతీ ఒక్కరూ బీజేపీ తరపున ప్రేమేందర్ రెడ్డికే ఓట్లు వేస్తామంటున్నారు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ ఏళ్లుగా టీచర్లకు జీతాలు చెల్లించడం లేదు. గతంలో కేసీఆర్ అన్యాయం చేసినందుకు ఇంటికి పంపించారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా డీఎలు చెల్లించలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా తమ హామీలు నిలబెట్టుకోలేదు. ఈటల రాజేందర్ అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హామీలు నిలబెట్టుకోలేనందుకు బుద్ధి చెప్పాలి. నిజాలు తెలుసుకుని ఓటును సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను." అని ఆయన వ్యాఖ్యానించారు. ఎత్తిన జెండా దించకుండా, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల కోసం పార్టీ కోసం జీవించిన వ్యక్తి ప్రేమేందర్ రెడ్డి అని ఈటల రాజేందర్ అన్నారు. "నల్గొండలో ఒక వ్యక్తి నడమంత్రపు సిరితో బీజేపీ ఎక్కడుంది అని అడిగాడు. 4 వ తేదీన తెలుస్తుందని చెప్పి వచ్చా. చాపకింద నీరులా తెలంగాణలో బీజేపీ పార్టీ బలం పుంజుకుంటోంది. చీమలు పుట్టలు పెడితే పాములు దూరినట్లు, మనమందరం కొట్లాడితే తెలంగాణ వచ్చింది. దీనిలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రశ్నించే గొంతు అంటూ మాట్లాడుతూ ఉంటారు ముఖ్యమంత్రి. కానీ ఇప్పుడు అధిష్టానం చేతిలో పిల్లిలా తయారయ్యారు. అధికార పార్టీలో ఉంటే ప్రశ్నించే అవకాశం ఉండదు. నేను పది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా ఎంతోమందితో భేటీలు, మీటింగులు నిర్వహించాను. అడ్వకేట్లతో, డాక్టర్లతో, నిరుద్యోగులతో, ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో, అంగన్ వాడీలతో, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాలు జరిగాయి. వారందరూ ఎన్నో బాధలు చెప్పుకున్నారు. శాసన సభలో కొట్లాడడానికి మనపార్టీ వాళ్లున్నారు. అలాగే శాసన మండలిలో కూడా ఏవీఎన్ రెడ్డి గారితో పాటు ప్రేమేందర్ రెడ్డి కూడా కొట్లాడడానికి రెడీగా ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నాం. ప్రజల పక్షాన నిలబడి కొట్లాడడానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ సిద్దంగా ఉంటుంది." అని ఈటల పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని మాజీ మంత్రి బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో, పాలకుర్తి నియోజకవర్గం స్థాయి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎన్నికల సందర్భంగా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఈటల మాట్లాడుతూ.. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని అన్నారు. ఇంత తక్కువ కాలంలో ప్రజల చేత చీత్కరింపబడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని,ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశాయన్నారు.

## అమిత్‌షాకు లైన్ క్లియర్ చేస్తున్న మోడీ

- ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ :** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అమిత్ షాను ప్రధానిని చేయడం కోసం.. ఆ పార్టీలోని సీనియర్ నేతలు శివరాజ్ సింగ్, వసుందర రాజే, ఖతర్ సాహెబ్, డాక్టర్ రమణ్ సింగ్‌లను పక్కన పెట్టారని ఆరోపించారు. నేడో రేపో యూపీ ప్రస్తుత సీఎం యోగి ఆధిత్యనాథ్‌ను సైతం పక్కన పెడతారన్నారు. అందుకు సంబంధించిన ప్రచారం సైతం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. శుక్రవారం న్యూఢల్లీలో విలేకరులకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. 2019లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేజ్రీవాల్ గుర్తు చేశారు. బీజేపీలో 75 ఏళ్లు వచ్చినా.. ఆ వయస్సు దాటిన నాయకులంతా తప్పకుండా రిటైర్ కావాల్సిందేనని అమిత్ షా స్పష్టం చేశారన్నారు.

# 400 సీట్లు ఎలా సాధ్యం

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**



**బెంగళూరు :** ప్రతి చోట ఓడుతున్న బిజెపి పార్టీకి 400కు పైగా సీట్లు ఎలా వస్తాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ కు మెజారిటీ రాబోతోందని ఆయన అన్నారు. తన హెూంటౌన్ కలబుర గిలో ఆయన ప్రజలతో మాట్లాడు తూ ఇండియా కూటమికి అనుకూ ల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. ఎందుకంటే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. పైగా భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై పెద్ద దాడి జరుగనున్నదని ఆయన హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసి పాలిస్తోందన్నారు. అందుకనే ప్రజలు ఇండియా కూటమిని గెలిపించి బిజెపికి షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. అందుకనే ఇండియా కూటమి సానుకూలతలు ఎక్కువ ఉన్నాయన్నారు. బిజెపి తిరిగి అధికారంలోకి రాకుండా ఆపగలిగే సామర్థ్యం ఇండియా కూటమికే ఉందన్నారు. జూన్ 4 వరకు ప్రజలు ఆగాలని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాల ఆధారంగానే తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తన లెక్క(అంచనా) ప్రకారం బిజెపి ప్రతి రాష్ట్రంలో ఓడుతోందన్నారు. ఈసారి కాంగ్రెస్ సీట్లు పెరుగుతాయని కూడా ఆయన తెలిపారు. ఇండియా బ్లాక్ కు ఎక్కువ సీట్లు రాబోతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు.

# నేడు ఆరో దశ ఎన్నికలకు సర్వం సిద్ధం

**న్యూఢల్లీ :** దేశవ్యాప్తంగా మొత్తం 7 దశల్లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశల పోలింగ్ జరిగింది. శని వారం 25 మే ఆరో దశ ఎన్నికలకు సంబం ధించిన పోలింగ్ జరగనుంది. ఈ దశలో లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢల్లీతో సహా మరో 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో మొ-ుత్తంగా 58 నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఉత్తరప్రదేశ్ 14, పశ్చిమ బెంగాల్ 8, ఢల్లీ 7, ఒడిశా 6, బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కశ్మీర్ 1, జార?ండ్ 4 సీట్లకుగానూ ఏకంగా 889 మంది అభ్యర్థుల బరిలో ఉన్నారు.గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్-రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా మే 7 నుండి మే 25 కు మార్చింది. ఇక రేపు జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలిం గ్ జరగనుంది. ఇక దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు చూస్తే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని సుల్తాన్ పూర్, ప్రతాప్‌గఢ్, ఫుల్పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, డోమ్రియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజంగఢ్, జౌన్‌పూర్, మచ్లిషహర్, భదోహి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని తమ్లుక్, కంఠి, ఘటల్, మేదినీపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ హర్యానా రాష్ట్రంలోని అంబాలా, కురుక్షేత్ర, సిర్సా, హిసార్, కర్నాల్, సోనిపట్, రోహ్తక్, భివానీ-మహేంద్రగఢ్, గుర్గావ్, ఫరీదాబాద్ జార?ండ్ రాష్ట్రంలోని గిరిడి, ధన్‌బాద్, రాంచీ, జంషెడ్‌పూర్ బీహార్ రాష్ట్రంలోని వాల్మీకి నగర్, పశ్చిమ్ చంపారన్, పూర్వి చంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్, శివన్, మహారాజ్‌గంజ్ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్, పూరి, ధెంకనల్, కియోంజర్ , కటక్, సంబల్పూర్ జమ్మూ కశ్మీర్‌జరుగనున్నాయి.

## ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

**జూన్ 27 నుంచి షురూ**

**హైదరాబాద్, ప్రజానావ :** తెలంగాణలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ విడుదల చేసింది. మొత్తం మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ జరగనుంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన ప్రవేశాల కమిటీ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం. జూన్ 30 నుంచి మొదటి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం. జుల్కై 12న మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్. జుల్కై 24న ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు. జుల్కై 30 నుంచి ఇంజినీరింగ్ తుది విడత కౌన్సెలింగ్. ఆగస్టు 5న తుది విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు. ఇంటర్నల్ స్లైడిరగ్ ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయం. ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియ. ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడిరగ్ సీట్ల కేటాయింపు. ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని ప్రకటించింది.

# సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

- కాంగ్రెస్ మయాంలో పరాయి పాలన
- ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**సూర్యాపేట మే 24 :** జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

## రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి : జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, మే 24 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లోపట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టుల ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి గత ప్రభుత్వ పథకాలను కూడా కొనసాగించడం లేదని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో ఐదు నెలలు అధికారంలో ఉండి విద్యుత్ నిర్వహణను ఆగం చేశారని విమర్శించారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని దాటవేస్తున్నారు. రైతు పండించిన పంటకు బోనస్ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఓటు వేస్తున్నామంటే మన గొంతును అభ్యర్థికి ఇస్తున్నట్లేనని స్పష్టం చేశారు. ప్రశ్నించే గొంతు ప్రశంసించే గొం తుగా మారిందని, అందుకే ప్రశ్నించే గొం తుక ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# బంగాళాఖాతంలో తుఫాన్

- తుఫానుకు 'రేమాల్' గా నామకరణం
- ఏపీలో అక్కడక్కడా వర్షాలకు ఛాన్స్

**అమరావతి, ప్రజానావ :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి డాక్టర్ సునంద్ వెల్లడించారు. రాగల 24 గంటల్లో తుఫానుగా అనంతరం తీవ్ర తుఫానుగా మారే అవకాశముందని హెచ్చరించారు. తుఫానుకు 'రేమాల్' గా నామకరణం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తుఫాను ఈశాన్య దిశగా కదిలి బంగ్లాదేశ్ తీరంలో 27 అర్ధరాత్రి దాటాక తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఒడిస్సా, బంగాల్, బంగ్లాదేశ్‌పై తుఫాను ప్రభావం ఉంటుందని చెప్పారు. మత్స్యకారులు ఎవరూ కూడా మధ్య బంగాళాఖాతంలోకి చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండదని వివరించారు. అయితే అత్యధిక ఉష్ణోగ్రతలు యథావిధిగా కొనసాగుతాయని అన్నారు. నైరుతి రుతుపవనాలు శ్రీలంక వరకు విస్తరించాయని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో రుతుపవనాలు వేగంగా కదులుతున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎపిలో రెండు రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులు పడే ఛాన్స్ ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కోస్తాంధ్ర తీర ప్రాంత జిల్లాల్లోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. పార్వతీపురం మన్యంతో పాటు కాకినాడ, కోనసీమ, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. అంతేగాక, అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నంద్యాల, అనంతపురం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. నేడు వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ నెల 25వ తేదీ వరకు తుఫాన్ గా మారితే ఆ తుఫానుకు రెమల్‌గా నామకరణం చేయనున్నారు. ఈశాన్య దిశగా కదులుతూ తూర్పు మధ్య ఖాతంలో తుఫాన్ గా వాయుగుండం మారనుంది. ఎపి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఈ నెల 25 నాటికి తీవ్ర తుఫాన్ గా మారే అవకాశం ఉంది. ఎపి, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను ఐఎండి అప్రమత్తం చేసింది. మే 26వ తేదీ సాయంత్రానికి బంగ్లాదేశ్-బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం కనిపిస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. వాయుగుండంతో సముద్రం అలజడిగా మారింది. బలంగా ఈదురుగాలులు వీస్తున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లద్దని అధికారులు సూచించారు. మత్స్యకారులు, రవాణా నౌకలకు వాతావరణ శాఖ హై అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసింది.

## కవిత బెయిల్‌పై విచారణ.. సోమవారానికి వాయిదా



**న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసులో వాదనలను సోమవారానికి వాయిదా వేసింది ధర్మాసనం. ఈడీ అరెస్ట్ చేసిన విధానం.. కేసులో కవిత పాత్ర గురించి దర్యాప్తు సంస్థ చెప్పిన విషయాలపై కవిత తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్ కాపీని కవిత న్యాయవాదికి మెయిల్ ద్వారా ఇవ్వాలని ఈడీ, సీబీఐ ని హైకోర్టు ఆదేశించింది. సోమవారం నాడు రెండు కేసుల్లో కవిత తరఫున వాదనలు పూర్తి చేయాలని హైకోర్టు ధర్మాసనం సూచించింది. మంగళవారం నాడు ఈడీ, సీబీఐ వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి. అనంతరం కవిత బెయిల్ పిటిషన్లపై విచారణను సోమవారానికి వాయిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై శనివారం నాడు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేస్తామని సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు.

# మోసపోతే గోస పడతాం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నకిరేకల్ ప్రచారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**నల్లగొండ, ప్రజానావ :** మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది.

ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## నిజాలు బయటపెడితే కేసులా

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కేటీఆర్
- ఆర్టీసీ లోగోపై కేసులు పెట్టడంపై ఆగ్రహం

**హైదరాబాద్, ప్రజానావ :** నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కొవిడ్ కాంట్రాక్ట్ వచ్చిందని సీఎం ఆరోపించారు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇకపోతే టీఎస్ ఆర్టీసీ కొత్త లోగో ప్రచారం విషయంలో బీఆర్ఎస్ నాయకులు, మద్దతుదారులపై కేసులు నమోదు చేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా స్పందించారు. ఈ అంశంపై ఎక్స్ వేదికగా డీజీపీ రవి గుప్తా, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్నవారిపై కేసులు ఎందుకు పెట్టలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆర్టీసీ కొత్త లోగో అంటూ ప్రచారం చేసిన ఎన్టీవీ, బిగ్ టీవీ చానెల్స్, వెలుగు దినపత్రికపై కేసులు ఎందుకు పెట్టలేదని అడిగారు. రాజకీయ పెద్దల మాటలు విని వేధిస్తే కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరించారు

# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా

- 14 అంతస్థులు కడితే తప్పేంటి
- కాంగ్రెస్ రావడంతో నిలిచిపోయిన నిర్మాణాలు
- కోమటిరెడ్డి వ్యాఖ్యలపై హరీష్‌రావు ఆగ్రహం



**హైదరాబాద్, ప్రజానావ :** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మహారాష్ట్ర ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

## పదికి చేరిన మృతుల సంఖ్య

### 5లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

**ముంబై :** మహారాష్ట్రలోని ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య 10కి చేరింది. పేలుడు ఘటన గురువారం జరిగింది. మహారాష్ట్రలోని డోంబివాలి ఎంఐడీసీ ప్రాంతంలోని ఓ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలింది. ఈ ప్రమాదం లో 10మంది మృతి చెందగా, మరో 60 మందికి పైగా గాయపడ్డారు. ఫ్యాక్టరీ యాజమాన్యంపై పోలీసులు హత్యాయ త్నం కింద కేసు నమోదు చేశారు. ముదాన్ కెమికల్ ఫ్యాక్టరీలో గురువారం మధ్యాహ్నం 1.40 గంటలకు బాయిలర్ పేలడంతో పేలుడు సంభవించింది. ఘటనా స్థలం నుంచి ఇప్పటి వరకు 10 మృతదేహాలను వెలికితీశారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించారు. క్షతగాత్రుల చికిత్స ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం కూడా ప్రభుత్వం ప్రకటించింది. డోంబివాలి బాయిలర్ పేలుడు కేసుపై ఉన్నత స్థాయి విచారణకు సిఎం ఆదేశించారు. ఘటనపై ముఖ్యమంత్రి షిండేతో పాటు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఎనిమిది మందిని సస్పెండ్ చేసినట్లు ఆయన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. సంఘటనా స్థలానికి ఎన్‌డిఆర్‌ఎఫ్, టిడిఆర్‌ఎఫ్ అగ్నిమాపక దళం బృందాలను రప్పించామని ఫడ్నవీస్ ట్వీట్‌లో రాశారు. సహాయ, సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ పేలుడు శబ్దం కిలోమీటరు దూరం వరకు వినిపించిందని తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలకు పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. పలు ఇండ్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. మధ్యాహ్నం 1.40 గంటల సమయంలో పేలుడు శబ్దం వినిపించిందని విపత్తు నిర్వహణ శాఖ అధికారి యాసిన్ తద్వీ తెలిపారు. పేలుడు తర్వాత సమీపంలోని మూడు ఫ్యాక్టరీలకు మంటలు వ్యాపించాయి. చాలా దూరం నుండి పొగ, మంటలు కనిపించాయి. ఘటనా ప్రాంతంలో పారిశ్రామిక భద్రతా విభాగం లేదని మహారాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేత అంబదాస్ దాన్వే అన్నారు. అలాంటి కర్మాగారం నివాస ప్రాంతానికి సమీపంలో ఉండకూడదు. ఇదే అతి పెద్ద నేరం. ఒక సాంకేతిక వ్యక్తి అక్కడ ఉండాలి. ఒక సాధారణ కార్మికుడు రియాక్టర్‌ను నిర్వహించలేరు. పేలుడుకు ఈ ఫ్యాక్టరీ యాజమాన్యమే బాధ్యత వహిస్తుంది. ఈ ప్రాంతంలో దాదాపు 450 ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇది మొదటి సంఘటన కాదు, 2016 నుండి ఈ పారిశ్రామిక ప్రాంతంలో ఇలాంటి ప్రమాదం జరగడం ఇది ఆరవది. కళ్యాణ్ డోంబివిలి మున్సిపల్ కార్పొరేషన్ (కెడిఎంసి) అగ్నిమాపక అధికారి దత్తాత్రేయ షెల్కే మాట్లాడుతూ ? ఫ్యాక్టరీ పక్కనే పెయింట్ కంపెనీ ఉందని చెప్పారు. అక్కడ ఇంకా మంటలు చెలరేగుతున్నాయన్నారు. ఘటనా స్థలంలో పెయింట్ కంపెనీతో పాటు కూలింగ్ ఆపరేషన్లు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఉదయం మరో మూడు మృతదేహాలను వెలికితీశారు. ఇప్పుడు మొత్తం మరణాల సంఖ్య 10కి చేరింది. ఈ విషయంపై ఎన్‌డిఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సారంగ్ కుర్వే మాట్లాడుతూ మంటలు అదుపులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి సాధారణంగా ఉందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.



## మోడీకి పెరిగిన పదవీకాంక్ష

### అందుకే ఇష్టం వచ్చినట్లుగా వ్యాఖ్యలు : కూనంనేని

**హైదరాబాద్, ప్రజానావ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విభజన హామీలు నెరవేర్చటంలో నరేంద్రమోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. గత పదేళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. పైగా విభజనపై ఇష్టం వచ్చిన రీతిలో పార్లమెంట్ వేదికగా విమర్శలు చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ కి పదవీకాంక్ష పీక్స్‌కు చేరిందన్నారు. ముస్లిం రిజర్వేషన్లను సాకుగా చూపి బీజేపీ ప్రజలను రెచ్చగొడుతోందని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్లు మారుస్తామని మోదీ చెప్పటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. నరేంద్ర మోదీకి ఎన్నికల కమిషన్ అంటే కూడా లెక్కలేకుండా పోయిందన్నారు. శ్రీరామనవమి కంటే ముందే శ్రీ రాముని అక్షంతలను పంపిణీ చేశారని, మోదీకి అధికార పిచ్చి పట్టిందని.. అధికారం కోసం దేశాన్ని ఖండాలుగా నరికే ఆలోచనతో బీజేపీ ఉందని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుర్చీ దిగిపోయి అదృష్టవంతుడయ్యారు... ఆయన పాపాలు ఇప్పటి ప్రభుత్వం మోస్తోందని... కొత్త ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలంటే అఖిలపక్షం మేధావుల సలహాలు,సూచనలు తీసుకోవాలన్నారు. వరికి రూ. 500 బోనస్ సన్న బియ్యానికే కాదు.. అన్ని రకాల బియ్యాలకు ఇవ్వాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. మూడు కిలోమీటర్ల వరకు భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరి ఉన్నారు. వీరికి 20 గంటల్లో దర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లో నిలబడ్డ భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అల్పహారం, పాలు, తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల రద్దీ కారణంగా జూన్ 30వ తేదీ వరకు ప్రతి శుక్ర, శని, ఆదివారాల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసినట్లు వెల్లడించారు. కాగా నిన్న స్వామివారిని 65,416 మంది భక్తులు దర్శించుకోగా 36,128 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.



## తీన్మార్ మల్లన్న గెలుపులో

# కీలక పాత్ర పోషించాలి

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి**

**నల్లగొండ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపిం చాలని కోరుతూ శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతీ యూత్ కాంగ్రెస్ కార్యకర్త మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలన్నారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణాధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిస్తే ఆ క్రెడిట్ యువజన కాంగ్రెస్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా రాకేష్, ఎండీ గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు జహంగీర్ బాబా, సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు హరికృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, నల్గొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండలాధ్యక్షుడు కోప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుసుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, అమిత్ షాకు కోర్టులంటే

# గౌరవం లేదు : షబ్బీర్ అలీ



**హైదరాబాద్ :** మోడీ, అమిత్ షాకు కోర్టులంటే లెక్కలేదని తెలంగాణ ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ విమర్శించారు. అందుకే కోర్టు పరిధిలో ఉన్న అంశాలను ఎన్నికల్లో ప్రచారంలో వాడకుంటున్నారని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టులో ఉందని గుర్తు చేశారు. న్యాయస్థానంలో విచారణలో అంశంపై మోడీ, అమిత్ షా ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసలు ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ నేతలు ఎలా చెబుతారని ఫైర్ అయ్యారు. ముస్లింలలో రిజర్వేషన్లు అందరికీ లేవని.. కేవలం వెనబడిన వారికి మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ముస్లిం రిజర్వేషన్లపై మాట్లాడి.. మత చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని షబ్బీర్ అలీ.. బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో శుక్రవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోసం ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బూత్ ఇంచార్జ్ బొట్టు కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రారెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి, మండల కార్యదర్శులు బబ్బురి శివ లింగం గౌడ్, బూడిద నర్సింహ, బీజేవైఎం మండలాధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు ఆకుల రవీందర్, ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, మధు, సూర్య, సాయి, మహేష్, హరికృష్ణ, ఓనం మధు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు(ఎం)మే 24 :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేం ద్రంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ఆదేశాలా మేరకు కాంగ్రెస్ పార్టీ బలపరి చిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేశ్, ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గ సిద్ధులు, బాల్ద శ్రీశైలం, పంతంగి ఉదయ్ కిరణ్, జూకంటి మధు, జంగావెల్లి రాజశేఖర్, వంగాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న డీసీఎం.. డ్రైవర్ దుర్మరణం

**రాజేంద్రనగర్ :** ముందు వెళ్తున్న లారీని డీసీఎం ఢీకొనడంతో డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగేంద్రబాబు తెలిపి న వివరాల ప్రకారం.. నగరంలోని బి.యన్.రెడ్డి ప్రాంతానికి చెందిన శిశుపాల్ రెడ్డి (49) శంషాబాద్ వైపు నుంచి గచ్చిబౌలి వైపు డీసీఎం లో వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఎగ్జిట్ నెంబర్ 18 వద్ద ముందు వెళుతున్న లారీని డీసీఎం ఢీకొంది. ఈ ప్రమాదంలో డీసీఎం నడుపుతున్న శిశుపాల్ రెడ్డి కడుపులో స్టీరింగ్ బలంగా తగలడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో డీసీఎంతో పాటు లారీ ధ్వంసమైంది. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వాహనాలను అక్కడి నుంచి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్‌లో కుమ్ములాట..

- మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రారంభంతో తారస్థాయికి వర్గ పోరు
- కారేపల్లిలో మినిస్టర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభించనున్న పొంగులేటి అనుచరగణం



**కారేపల్లి :** కాంగ్రెస్‌లో వర్గ పోరు తీవ్రమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి గురువారం తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కారేపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మంత్రి పొంగులేటి వర్గాలకు మధ్య ఎమ్మెల్యే సమక్షంలోనే వాదోపవాదాలు జరిగినాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే కూడా ఏకపక్షంగా తన వర్గానికి మద్దతు పలికి పొంగులేటి మనుషులను వేదిక దిగండి అంటూ హుకుం జారీ చేయడంపై ఖంగు తిన్న పొంగులేటి వర్గీయులు సభావేదిక పై నుండి వెళ్ళిపోయారు. దీనిని మంత్రి పొంగులేటి వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏక పక్షంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే తీరుతో ప్రజలకు, ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు సక్రమంగా చేరడానికి కార్యకర్తలను సన్నద్ధం చేయడం కొరకు మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో ఈనెల 28వ తేదిన ప్రారంభించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మూడు గ్రూపులకు సమన్వయం లేక నివురుగప్పిన నిప్పులాగా ఉన్న వర్గ పోరు మంత్రి క్యాంపు కార్యాలయం ప్రారంభంతో తారాస్థాయికి చేరే అవకాశం ఉందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మద్దతుగా

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**హాజరైన మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి**




**నకిరేకల్ మే 24 :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మద్దతుగా నకిరేకల్ లో శుక్రవారం నిర్వహించిన ప్రచారంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోసపోతే గోస పడుతాం అని చెప్పినం.. ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విచక్షణతో ఓటయ్యాలన్నారు. రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేసిండు రేవంత్ రెడ్డి.. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండు, సన్న వొడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం ఓట్లప్పుడు మాత్రమే రైతు బంధు ఇస్తుందని, మహిళలకు 2,500 ఇస్తామని మోసం చేసిందన్నారు. దేవుళ్ళ మీద ఓట్లు వేస్తూ రేవంత్‌రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని, నోటిఫికేషన్లు ఇవ్వకుండా, జాబ్‌లు ఇచ్చినం అని అబద్ధాలు అడుతున్నారని పేర్కొన్నారు. 30 వేల ఉద్యోగాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే కాంగ్రెస్ వాటికి కాగితాలు పంచిందన్నారు. గొప్ప విద్యావంతుడైన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడి నిరుద్యోగులకు, ఉద్యోగులకు న్యాయం చేస్తాడన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పచ్చి బ్లాక్ మైలర్ అని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్లు బండా నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

**బీజేపీ నేత ఈటెల రాజేందర్**



**తొర్రూరు :** తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ మంత్రి బీజేపీ నేత ఈటెల రాజేందర్ అన్నారు. మహబూ బాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో, పాలకుర్తి నియోజకవర్గం స్థాయి, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎన్నికల సందర్భం గా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఈటట మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించ లేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవాలని నిరుపేదలు ఆస్తుల అమ్మి వైద్యం చేయించుకుంటున్నారని తెలిపారు. నిరుపేదలకు వైద్యం ఖర్చులు పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు ఇస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమని అన్నారు. ఇంత తక్కువ కాలంలో ప్రజల చేత చీత్కరింపబడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు చేసి ఢిల్లీకి తరలిస్తుందని సాక్షాత్తు మోడీ, అమిత్ షా నే తెలిపారన్నారు.

## బ్రాహ్మణుల సమస్యల

# పరిష్కారానికి కృషి

**నారాయణఖేడ్ మే 24:** మండల బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని బ్రాహ్మణ సేవా సమాజం నియోజకవర్గ అధ్యక్షులు కిషన్ రావు దేశ్ పాండే, మండలాధ్యక్షుడు రామచంద్రాచారి అన్నారు. నారాయణఖేడ్ శివాలయంలో శుక్రవారం మండల కార్యవర్గ సమావేశం, పెద్ద శంకరంపేట మండల బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సమాజం సేవా సంస్థ మండల గౌరవాధ్యక్షుడు కృష్ణ శర్మ, ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, సభ్యులు సంతోష్ శర్మ, జగన్నాథరావు, గిరిధర్ రావు, సంగన్న, గుడి చంద్రశేఖర్ శర్మ, నాగరాజ్ శర్మ, ప్రభాకర్ రావు, డాక్టర్ ఫణిందర్, మహేష్ శర్మ, గిరి ప్రభాకర్ రావు తదితరులున్నారు.

## భార్యను సంసారానికి పంపడం లేదని మామపై హత్యయత్నం

**జూబ్లిహిల్స్:** తన భార్యను ఇంటికి పంపటంలేదు అని మామ పై అల్లుడు హత్యాయత్నం చేసిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ , పాలకొల్లు ప్రాంతానికి చెందిన రామారావు (65) అనే వ్యక్తి కూతురుతో అల్లుడు సుబ్రహ్మణ్యం (30) కి వివాహం జరిగింది. వీరు ఇరువురు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని యాదగిరి నగర్ లో నివాసం ఉంటున్నారు. అయితే కొన్ని రోజులుగా సుబ్రహ్మణ్యం భార్య పుట్టింటి దగ్గర నుండి సుబ్రహ్మణ్యం (అత్తింటికి) రావడంలేదని, ఆగ్రహానికి లోనైన సుబ్రహ్మణ్యం , భార్యని ఇంటికి పంపించటం లేదని తన మామ పై కోపం తో శుక్రవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో యాదగిరి నగర్ లోని మామ ఇంటికి వెళ్లి మామ రామారావు (65) పై బ్లేడ్ తో మెడ మీద కోసి, హత్యాయత్నంకి ప్రయత్నించాడు. అప్రమత్తం అయిన కుటుంబ సభ్యుల రాక తో రామారావుని ఆసుపత్రికి తరలించి, మధురా నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఉద్యోగులకు పోలింగ్ రోజున

# క్యాజువల్ లీవ్

- కలెక్టర్ హరిచందన

**నల్లగొండ మే 24 :** వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవ ర్గంలో ఓటర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈనెల 27న ప్రత్యేక క్యాజువల్ లీవ్ ఇస్తున్నట్లు కలెక్టర్ హరిచంద్ర దాసరి ఓ ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో పని చేసే పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలన్నారు.

### బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేదం

ఈనెల 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్ లపై నిషేదం ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్ లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్య తీసుకోబడుతుందని తెలిపారు.



## పోలింగ్ కేంద్రాల వద్ద

# 144 సెక్షన్

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ :** ఈ నెల 27న నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా వరం గల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ఈ నెల 27 తేదీ రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. కావున కమిషనరేట్ పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారు లకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# అందుబాటులో సబ్సిడీపై విత్తనాలు

**చింతపల్లి మే 24:** సబ్సిడీ పైన జీలుగ, జనుము విత్తనాలు అందజేస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీలక్ష్మి చెప్పారు. శుక్రవారం చింతపల్లి మండలంలో ఆమె రైతులకు సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు అందజేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పైన పచ్చి రొట్టెలు అందజేస్తుందని, ఈ పచ్చి రొట్ట పైరు వేసుకోవడం వలన భూసారం బాగా పెరుగుతుందని, చవుడు నేలల్లో వేసినట్లయితే చౌడు తగ్గిపోతుందని పేర్కొన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తో చింతపల్లి పీఏసీఎస్ కార్యాలయం, గ్రామాల్లోని రైతు వేదిక ఏఈఓలను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రావణి కుమారి, పీఏసీఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై పరువు నష్టం దావా వేస్తా

## మంత్రి జూపల్లి



**వనపర్తి :** వనపర్తిలో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డి హత్య తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ హత్య వెనక కాంగ్రెస్ నేతలు ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇది మమ్మాటికి రాజకీయ హత్య అని కేటీఆర్ మండిపడ్డారు. ఆయనతో పాటు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా కాంగ్రెస్ పై ఆరోపణలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హత్య వెనుక ఉన్నారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. అంతేకాదు.. జూపల్లిని బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో తనపై వస్తున్న ఆరోపణలను జూపల్లి ఖండించారు. హత్య ఘటనలో తన హస్తం ఉందని కేటీఆర్ ఎలా మాట్లాడటం సమంజసం లేదని అన్నారు. అసలు శ్రీధర్ రెడ్డికి, రాజకీయాలకు సంబంధమే లేదని తేల్చి చెప్పారు. శ్రీధర్ రెడ్డి కుటుంబంలో ఆస్తి తగాదాలు ఉన్నాయని.. ఆయన వల్ల చాలా మంది చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. దీంతో.. ఆయన శత్రువుల ఎవరైనా ఈ పని చేసి ఉండొచ్చని మంత్రి జూపల్లి అనుమానించారు. అంతేకాదు.. మాజీ ఎమ్మెల్యేతో శ్రీధర్ రెడ్డికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయని చెప్పారు. శ్రీధర్ రెడ్డి హత్యపై లోతైన దర్యాప్తు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలు తనపై కక్ష కట్టారని ఆరోపించారు. గతంలో జరిగిన ఓ హత్యను కూడా తనకు లింక్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఆ హత్య కూడా భూ వివాదం వల్లే జరిగిందని క్లారిటీ ఇచ్చారు. గంద్రపల్లి, లక్ష్మీపల్లిలో రెండు హత్యలపై ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు. తప్పుడు ప్రచారాలతో తనను ఎవరూ దెబ్బకొట్టలేరని చెప్పారు. ఇంకో సారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని వార్నింగ్ ఇచ్చారు.

# పూణే కారు ప్రమాద ఘటనలో బిగ్ ట్విస్ట్..!



**పూనే :** పూణే కారు ప్రమాద ఘటనలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో కారును నడిపింది తన కొడుకు కాదని డ్రైవర్ అని మైనర్ బాలుడి తండ్రి విశాల్ అగర్వాల్ తెలిపారు. డ్రైవర్ కూడా తానే కారు నడిపినట్లు పోలీసులు ముందు అంగీకరించాడు. మైనర్ స్నేహితులు కూడా డ్రైవరే కారు నడిపాడని చెప్పారు. పుణేలో గత ఆదివారం తెల్లవారుజామున 3.15గంటలకు పోర్స్ కారు వేగంగా వచ్చింది. తన ముందు ఉన్న బైక్‌ను వేగంగా ఢీ కొట్టింది. కారు ఢీ కొనడంతో బైక్‌పై ఉన్న ఇద్దరు ఎగిరిపడి స్పాట్‌లోనే మృతిచెందారు. కళ్యాణినగర్ ప్రాంతంలో పబ్‌లో మద్యం సేవించిన 17 ఏళ్ల బాలుడు గంటకు 200 కి.మీ. వేగంగా వెళ్తున్న పోర్షే కారు డ్రైవ్ చేసుకుంటూ వచ్చాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన అనీష్ అవధియా, అశ్విని కోష్ట అనే ఇద్దరు ఐటీ నిపుణులను ఢీకొట్టింది. అశ్విని 20 అడుగుల మేర గాలిలోకి ఎగిరి పడిపోయాడు. అనీష్‌ను ఆగి ఉన్న కారులోకి విసిరివేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. నిందితుడి తండ్రి రియల్ ఎస్టేట్ డెవలపర్ కొడుకుని పోలీసులు గుర్తించారు. అయితే గంటల వ్యవధిలోనే బెయిల్‌పై బయటికి తెచ్చాడు. నిందితుడికి కోర్టు బెయిల్ మంజూర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో తాజాగా ఈ కేసు కొత్త మలుపు తిరిగింది. కారు నడిపింది తన కుమారుడు కాదని, తమ డ్రైవర్ అని బాలుడి తండ్రి విశాల్ అగర్వాల్ చెప్పడం పలు విమర్శలకు దారితీస్తోంది. ప్రమాదానికి సంబంధించి వీడియో ఆధారిత సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ ఈ కేసు నుంచి మైనర్‌ను తప్పించేందుకే డ్రైవర్‌ను ఇరికించారనడంలో ఎలాంటి సందేహం లేదని నెటిజన్లు అంటున్నారు.

# గాలిలో గింగిరాలు కొట్టిన హెలికాప్టర్




**కేదార్‌నాథ్ :** కేదార్‌నాథ్‌లో హెలికా ప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ జరిగింది. హెలికాప్టర్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ఆ హెలికాప్టర్‌ను అత్యవసరంగా దించేశారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌తో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. హెలిప్యాడ్‌కు దాదాపు 100 మీటర్ల ముందు హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండింగ్ చేయబడింది. పైలట్‌తో సహా ప్రయాణీకులందరూ సురక్షితంగా బయటపడ్డారు. ప్రయాణికులం తా క్షేమంగా ఉన్నారని హెలికాప్టర్ పైలట్ తెలిపారు. ఇదిలావుండగా, హెలికాప్టర్ సిర్సీ హెలి ప్యాడ్ నుండి కేదార్‌నాథ్ ధామ్‌కు వస్తోందని, ఆరుగురు ప్రయాణికులతో ఉందని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి తెలిపారు. సాంకేతిక సమస్య కారణంగా హెలికాప్టర్ 7.05 గంటల ప్రాంతంలో కేదార్‌నాథ్ ధామ్ హెలి ప్యాడ్‌కు దాదాపు 100 మీటర్ల ముందు అత్యవసరంగా ల్యాండింగ్ చేయబడిందని ఆయన చెప్పారు. హెలికాప్టర్‌లోని రోటర్‌కు సమస్య తలెత్తడంతో.. క్రిస్టల్ కంపెనీకి చెంది న ఆ హెలికాప్టర్.. హెలిప్యాడ్‌కు దూరంగా ల్యాండ్ అయ్యింది. ఫటా నుంచి కేదార్‌నాథ్ ఆలయానికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

# ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

## ఎమ్మార్వో విజయ కుమార్




**చింతపల్లి మే 24:** మండల కేంద్రం లోని ఆదర్శ పాఠశాల ఆవరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తహసి ల్దార్ విజయ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని చెప్పారు. చింతపల్లి మండలంలో 1029 మంది పురుషులు, 457 మంది మహిళలు మొత్తం 1486 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వీరంతా తప్పనిసరిగా ఓటువేసి తమ ఓటు హక్కును వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బీ యాదయ్య తోపాటు పలువురు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గ్రాడ్యుయేట్లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న మాజిమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి – సూర్యాపేట



# బీఆర్ఎస్ అసత్య ప్రచారాలను నమ్మొద్దు

- పదేండ్ల పాలనలో ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టింది బీఆర్ఎస్
- తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియమ్మ
- దొరల అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో మంత్రి సీతక్క

**విశ్వంభర, ములుగు మే 24:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి పట్టుమని ఆరునెలలు కాకుండానే కావాలని నేడు కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ములుగు మండలం, ఇంచర్లలో జరిగిన సభలో మంత్రి ప్రశంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.500 బోనస్ పథకాలు ప్రవేశ పెట్టిందని, అలాగే పార్లమెంట్ ఎన్నికల తరువాత ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు, ఆగస్టు 15 వరకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఎన్నో మెగా డీఎస్సీ లాంటి ప్రకటనలు ఇచ్చారని, అలాగే శాశ్వత పద్ధతిన ఉద్యోగ భర్తీ చేపట్టి, గత పదేండ్ల దుర్మార్గుల పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి చేయనున్నట్లు పేర్కొన్నా రు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిం ది కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీపై కావాలని కొందరు అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గం అని అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని, మల్లన్న కూడా పోరాట పటిమ కలిగిన వ్యక్తి అని, దొరల అహంకార పూరిత ధోరణి పై తిరుగుబాటు జెండా ఎగరేసిన వ్యక్తి అన్నారు. బీఆర్ఎస్ అన్యాయాలను, అక్రమాలను బయటికి తీసిన ప్రజా గొంతు క తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అందరూ మే 27 న రెండవ నెంబర్ హస్తం గుర్తుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ రాహుల్ రాజ్



**నారాయణఖేడ్ మే 24:** జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను గడువులోగా పూర్తి చేయాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో చేగుంట పాఠ శాలలో అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలిం చారు. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ.. జిల్లాలోని గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఎంపికైన 562 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఇప్పటి వరకు అభివృద్ధి పనులు 60% పూర్తయ్యాయన్నారు. ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో పనుల పురోగతిపై సమీక్షించి త్వరితంగా పూర్తయ్యే లా నిత్యం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



**భద్రాచలం :** భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద స్థితితో మృతిచెందింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కొణిజర్ల మండలం సిద్ధిక్‌నగర్‌కు చెందిన పగిడిపల్లి కారుణ్య (17) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ ఫస్టియర్ చదువుతోంది. గురువారం తెల్లవారుజామున 3:40 గంటలకు ఓ విద్యార్థిని బాత్‌రూం వెళ్లేందుకు బయటకు రాగా కారుణ్య కళాశాల ఆవరణలో రక్తపుగాయాలతో పడి ఉన్న విషయాన్ని గమనించి తోటి విద్యార్థినులతో కలిసి హాస్టల్ వార్డెన్‌కు తెలిపింది. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ రాత్రి 8.30 గంటలకు మృతి చెందినట్లు ఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు. ఆసుపత్రి వద్ద మృతురాలి కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. ఏఎస్పీ ఆసుపత్రి వద్దకు వచ్చి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా కారుణ్య కళాశాల భవనంపైకి వెళ్లినట్లు సీసీ కెమెరా ఫుటేజీలో రికార్డు కావడంతో ఎందుకు వెళ్లి ఉంటుందోనని పోలీసులు ఆరా తీరుస్తున్నారు. పైఅంతస్తు నుంచి తానే దూకిందా? లేక ఎవరైనా తోసివేశారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. హాస్టల్‌లోకి ఆఘంతకుడు ప్రవేశించడం చూశామని కళాశాల విద్యార్థినులు తెలపడం గమనార్హం. కళాశాల యాజమాన్యం అసలు విషయాన్ని కప్పిపుచ్చుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ జరపాలని దళిత సంఘాలు పట్టుపడుతున్నాయి.

# ప్రియురాలు పిలిచిందని తెల్లవారుజామున ఇంటికి వెళ్లిన ప్రియుడు

- సీసీ కెమెరా ద్వారా అలర్ట్ అయి పట్టుకున్న ప్రియురాలు తండ్రి
- అతన్ని చితకబాదుతుండగా గదిలోకి వెళ్లి దాక్కున్న ప్రియుడు
- డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రియుడు

**చార్మినార్ :** ప్రియురాలు పిలిచిందని తెల్లవారుజామున ఇంటికి వెళ్లిన ప్రియుడికి గట్టి షాక్ తగిలిన ఘటన బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ... పాతబస్తీ గౌస్ నగర్‌కు చెందిన అబ్దుల్ సోహైల్ (25) కు అదే ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికతో సంవత్సరం క్రితం పరిచయమయ్యింది. ఈ నేపథ్యంలోనే వారి మధ్య ప్రేమ చిగురించి పెళ్లికి సిద్ధమయ్యారు. మూడు నెలల క్రితం ఆ ప్రేమ జంట ఇంటి నుంచి పరారయ్యింది. మైనర్ బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బండ్లగూడ పోలీసులు అబ్దుల్ సోహైల్ పై ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 45 రోజులు జైలు జీవితం గడిపిన అనంతరం సోహైల్ బెయిల్‌పై ఇటీవల ఇంటికి వచ్చాడు. సమాచారం అందుకున్న ప్రియురాలు మనకు కొడుకు పుట్టాడని ఇంకా వచ్చిచూడవా? అంటూ గత మూడు రోజులుగా సోహైల్‌కు ఫోన్‌లు చేయసాగింది. దీంతో శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు మరోమారు సోహైల్ కు ఫోన్ చేయడంతో ప్రియురాలి ఇంటికి వెళ్లాడు. ఇంటి దగ్గరకి చేరుకున్నప్రియుడు మీనాన్న కు సంబంధించిన వాళ్లు ఇంటి బయట ఉన్నారని, సీసీ కెమెరాలు ఆన్‌లో ఉన్నాయా? అని ప్రియురాలికి ఫోన్ చేసి అడిగాడు. నేను సీసీ కెమెరాలు ఆఫ్ చేస్తానని చెప్పడంతో వెనుక మార్గం నుంచి ప్రియుడు ఇంట్లోకి ప్రవేశించాడు. సోహైల్ ఇంట్లోకి రాగానే సీసీ కెమెరా ద్వారా అలర్ట్ అయిన ఆమె తండ్రి అతన్ని పట్టుకున్నాడు. సోహైల్‌ను చితకబాదుతుండగా అతను తప్పించుకుని అదే ఇంట్లో ఓ గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నాడు. వెంటనే సెల్ఫీ వీడియోలు తీసుకుని నన్ను చంపేస్తున్నారంటూ నేను గదిలోకి వెళ్లి దాక్కున్నానని, నన్ను రక్షించండి అంటూ డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్న అనంతరం వారి సమక్షంలో ఆ గది నుంచి బయటికి వచ్చాడు. దీంతో పోలీసులు సోహైల్ ను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. దీనికి సంబంధించిన ఆడియోలు, సెల్ఫీ వీడియోలు వైరల్‌గా మారాయి. ఆమె తండ్రి ఓ బీఆర్ఎస్ నాయకుడని మా పై కావలసుకుని కుట్రతో కేసులు పెడుతున్నాడని, సోహైల్ సోదరి ఆరోపించింది.




# ఎంపీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

## తేల్చి చెప్పిన స్వాతి మాలీవాల్

**ఢిల్లీ :** ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ తన పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేశారు. పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా అభ్యర్థిస్తే ఖచ్చితంగా పదవి నుంచి వైదొలిగేదాన్నన్నారు. అలా కాకుండా దాడి చేయడంతో... ఇప్పుడు పదవికి రాజీనామా చేసేదే లేదని తేల్చి చెప్పారు. "ఆప్ ను స్థాపించిన నాటి నుంచి పార్టీ కోసం ఎంతో శ్రమించాను. 2006లో వీరితో కలిసి పని చేసేందుకు వీలుగా నా ఉద్యోగాన్ని వదులుకున్నాను. అప్పుడు మా సంస్థలో ముగ్గురే ఉండేవారు. వారిలో నేను ఒకరిని. ఎవరికైనా నా రాజ్యసభ సీటు కాలవాలంటే నన్ను అడగాలి. పార్టీ కోసం జీవితాన్నే ఇచ్చాను. ఎంపీ సీటు చాలా చిన్న విషయం. నేను ఆప్ లో చేరినప్పటి నుంచి ఎటు వంటి పదవీ కోరలేదు. కానీ, వారు నాతో ఇలా ప్రవర్తిస్తున్నారు. ఇప్పుడు నేను ఎట్టిపరిస్థితుల్లో రాజీనామా చేయను " అని మాలీవాల్ పేర్కొన్నారు.

# తెలంగాణ పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ :** 2024-25 విద్యాసంవత్సరానికిగానూ పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలయ్యింది. ఈ మేరకు జూన్ 20వ తేదీ నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయించింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. జూన్ 22వ తేదీ నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం, జూన్ 30వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా రెండో విడత కౌన్సెలింగ్‌ను జూలై 7వ తేదీన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. జూలై 9న వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉంటుందనీ.. 13నుంచి సీట్ల కేటాయింపు ఉండనునట్లు తెలిపారు. జూలై 21వ తేదీ నుంచి ఇంటర్నల్ స్లైడింగ్‌కు అవకాశం కల్పించారు. అలాగే జూలై 24వ తేదీ లోపు అన్ని సీట్లను భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. మరోవైపు జూలై 23న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు.



# ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలి

- పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్ : ఎస్పీ చందనా దీప్తి

**నల్లగొండ మే 24:** వరంగల్ –ఖమ్మం –నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, 25-05-2024 సాయంత్రం 4 గంటల నుంచి తేది 27-05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ ఉంటుందని ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవ్వరూ.. 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై మరింత పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిర్యాదు చేయగలరని అన్నారు. వేరే నియోజకవర్గం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడదని, లాడ్జ్ లు, గెస్ట్ హౌస్ లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీల వారు 25-05-2024 సాయం త్రం 4 గంటలలోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని పేర్కొ న్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.



# కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం

బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.




## 31న వస్తున్న గంగం గణేశా !

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణేశా' . ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మూవీ సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్‌ను అందించారు. ఓవైపు కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రగతి శ్రీవాస్తవ, ఎన్ సారిక ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తుండగా.. ఇమ్మాన్యుయేల్, వెన్నెల కిషోర్, రాజ్ అర్జున్, సత్యం రాజేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్ధంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ మూవీని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్.

# రోహిత్ శెట్టి.. సింగం అగెయిన్




రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ సినిమాలకు బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే ఫ్రాంచైజీలో వస్తున్న తాజా చిత్రం సింగం అగెయిన్. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్ సందర్భంగా కశ్మీర్‌లో సహస్ర సీమా బల్ జవాన్లతో అజయ్ దేవ్‌గన్, రోహిత్ శెట్టి టీం దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా సింగం మరోసారి ఆన్‌డ్యూటీలో అంటూ.. అజయ్ దేవ్‌గన్ షూటింగ్ లొకేషన్‌లో దిగిన స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. బాజీరావు సింహం.. ఎస్-ఎస్‌పీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ జమ్మూ / కశ్మీర్ పోలీస్..జీతిని త్వరలో వస్తుందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్వీట్ చేసింది. సింగం అగెయిన్ మరో బ్లాక్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేయడం పక్కా అని అజయ్ దేవ్‌గన్ తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సింగం ఫ్రాంచైజీలో వస్తున్న మూడో పార్టు ఇది. ఈ మూవీలో రన్‌వీర్ సింగ్, అర్జున్ కపూర్, టైగర్ ష్రాఫ్, కరీనాకపూర్, దీపికాపదుకొనే, అజయ దేవ్‌గన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. దీపికాపదుకొనే పోలీసాఫీసర్ గెటప్‌లో యాక్షన్ మూడ్‌లోకి వెళ్లిన స్టిల్ ఒకటి ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. రోహిత్ శెట్టి ఇండియన్ పోలీస్ ఫోర్స్ ప్రాజెక్ట్‌తో డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెట్టాడు. సిద్ధార్థ్ మల్హోత్రా, శిల్పాశెట్టి, వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటించిన ఈ సిరీస్ జనవరి 19న ప్రైమ్ వీడియోలో రిలీజైంది.




# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు

77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియాకు అవార్డు దక్కింది. మైసూరుకు చెందిన ఫిల్మ్‌మేకర్ చిదానంద ఎస్ నాయక్‌ను అవార్డు వరించింది. సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో అనే ఫిల్మ్‌కు లా సినెఫ్ అవార్డు దక్కింది. పూణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియాలో టెవివిజన్ వింగ్‌లో ఆయన ఏడాది కోర్సు చేశారు. దానిలో భాగంగా తీసిన సన్‌ఫ్లవర్స్ చిత్రానికి ఆ అవార్డు దక్కింది. కన్నడ జానపదులకు చెందిన ఓ మహిళ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లా సినెఫ్ మూడవ బహుమతి కూడా భారతీయులకే దక్కింది. బన్నీవుడ్ అనే యానిమేషన్ చిత్రం తీసిన భారతీయ సంతతి మహిళ మాన్సీ మహేశ్వరిని అవార్డు వరించింది. మీరట్‌లో మహేశ్వరి జన్మించారు. ఎన్‌ఐఎఫ్‌టీ ఢిల్లీలో ఆమె విద్యాభ్యాసం చేశారు. యూకేలోని నేషనల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్కూల్లో కూడా ఆమె చదివారు. లా సినెఫ్ అవార్డుల్లో రెండో ప్రైజ్‌ను కొలంబియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆస్యా సెగలోవిచ్‌కు దక్కింది. ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 15000 యూరోలు గ్రాంట్ ఇస్తారు. రెండో ప్రైజ్ విన్నర్‌కు 11,250 యూరోలు, మూడవ ప్రైజ్ విన్నర్‌కు 7500 యూరోలు దక్కుతాయి. అవార్డు దక్కిన సినిమాలను జూన్ 3వ తేదీన సినిమా డు పాంథియన్ థియేటర్‌లో స్క్రీన్ చేస్తారు. గడిచిన అయిదేళ్లలో లా సినెఫ్ అవార్డుల్లో ఇండియాకు ఫస్ట్ ప్రైజ్ దక్కడం ఇది రెండో సారి. 2020లో ఎఫ్‌టీఐఐకి చెందిన అస్మితా గుహ నియోగికి అవార్డు దక్కింది. ఆమె క్యాట్ డాగ్ అనే చిత్రాన్ని తీశారు.




# పర్యావరణానికి సవాల్‌గా వ్యర్థాలు

**మంచుకొండల్లో గుట్టల్లా పేరుకుంటున్న చెత్త**
**పర్వతారోహకులు, పర్యాటకుల తాకిడితో పెరుగుతన్న కాలుష్యం**

**న్యూఢిల్లీ :** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్ చెత్తకుప్పగా మారుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పర్యాటకులకు తోడు, పర్వతారోహకులు వదిలేస్తున్న చెత్త కారణంగా పర్వత శ్రేణులు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇది మనకు తీరని నష్టం చేస్తుందని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దీనినుంచి గుణపాఠం నేర్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ సహా వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్నారు. మరో ముఖ్యంగా 8,848 మీటర్ల ఎత్తు ఉండే ఎవరెస్ట్ శిఖరంపై టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతున్నది. ఎవరెస్ట్ అధిరోహణకు ఏటా వేలా మంది పర్వతారోహకులు వెళ్తుంటారు. వీరంతా వాడి పడేసే వస్తువులు, ఇతరత్రా వాటి వల్ల ఎవరెస్టు పర్వతం ప్రపంచంలోనే ఎత్తయిన వ్యర్థ పదార్థాల డంపింగ్‌గా మారుతున్నది. గత కొన్నేండ్ల కార్యకలాపాల వల్ల పర్వతంపై 50 టన్నుల మేర చెత్త మిగిలి ఉండే అవకాశం ఉన్నదని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద ప్రతి సీజన్‌లో 75 టన్నుల వ్యర్థాలను తొలగిస్తుంటారు. ఇంకా పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, దాన్ని తొలగించడం ప్రతి ఏడాది ఒక నిరంతర ప్రక్రియగా మారింది. ఇది అత్యంత దారుణమైన నిజమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఇలాంటి వాటిని ఎలా నిర్మూలించుకోగలమో ఆలోచన చేయాలన్నారు. ఎవరెస్టు పర్వతం, దాని సమీపంలోని సాగరమాత నేషనల్ పార్క్‌కు ఏటా వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. 2014, 2017 మధ్య ఈ సంఖ్య రెట్టింపు అయింది. ప్రస్తుతం ప్రతి ఏడాది 60 వేల మంది వరకు విదేశీ పర్యాటకులు పార్కుకు వస్తున్నారు. వీరికి అదనంగా వేలాది నేపాలీ గైడ్స్ ఉంటుంటారు. వీరు ప్రతి ఏడాది 1,000 టన్నుల వ్యర్థాలను వదిలి వెళ్తారని ఒక అంచనా. అయితే ఇందులో చాలా వరకు పార్కులోనే ఉండిపోతున్నది. ప్రధానంగా పర్వతారోహణను ప్రారంభించే ఎవరెస్టు బేస్ క్యాంపు వద్ద అధికంగా వ్యర్థాలు పడి ఉంటున్నాయి. క్యాంపుల వద్ద ఉండే చెత్తను చాలా వరకు శుభ్రం చేస్తున్నప్పటికీ, పర్వతంపై ఉండే వ్యర్థాల మొత్తాన్ని క్లీన్ చేయడం సాధ్యపడటం లేదు. ఎందుకంటే అంత ఎత్తుకు వెళ్లి వాటిని సేకరించి మళ్లీ కిందకు తీసుకుని రావడం సాధ్యమయ్యే పనిగా లేదు. ఎవరెస్టుపై అత్యంత కాలుష్య ప్రాంతంగా నాల్గవ క్యాంపు ఉన్నది. ఇది పర్వతారోహకులు చివరగా ఆగే స్థలం. సముద్ర మట్టానికి 7,900 మీటర్ల ఎత్తులో ఉండే, డెత్ జోన్‌గా పిలిచే ఈ ప్రాంతం నుంచి వ్యర్థాలను తీసుకురావడం అంత సులభం కాదని ది ఎవరెస్టు ప్రాజెక్టు సీఈవో కౌఫ్‌మాన్ పేర్కొన్నారు. ఈ సైట్ వద్ద పర్వతారోహకులు కొంత సేపు మాత్రమే ఆగుతారు. తమ ప్రాణాలకు ముప్పు పొంచి ఉండే నేపథ్యంలో కిందకు దిగి వచ్చే సమయంలో చాలా త్వరగా వచ్చేస్తారు. ఈ క్రమంలో తమకు సంబంధించిన టెంట్లు, ఆక్సిజన బాటిళ్లు, స్టీల్ గిన్నెలు, స్పూన్లు వంటివి అక్కడే వదిలేస్తారు. వ్యర్థాల నిర్వహణను సాగరమాత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(ఎస్‌పీసీసీ) చేపడుతున్నది. 2014 నుంచి ఎవరెస్టు బేస్ క్యాంపును దాటి వెళ్లిన వారు తిరిగి 8 కేజీల వ్యర్థాలను తమ వెంట కిందకు తీసుకురావాలనే నిబంధన పెట్టారు. లేకుంటే 4 వేల డాలర్లు (రూ.3.3 లక్షలు) డిపాజిట్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. వ్యర్థాల నిర్వహణకు ఎస్‌పీసీసీ ఎంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం అవుతున్నట్టు కనిపించడం లేదు. మరోవైపు ఎవరెస్టుపై చెత్తను తొలగించడంలో నేపాల్ సైన్యం కూడా సహకారం అందిస్తున్నది. 2022లో ఎవరెస్టు, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 34 టన్నుల వ్యర్థాలను తొలగించామని ఆర్మీ పేర్కొన్నది. ఈ క్రమంలో నిబంధనలు కఠినతరం చేయాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు.

# పాలుతాగుతున్న పోచ్చమ్మ తల్లి

**ప్రచారంతో మదీనాగూడకు పోటెత్తిన భక్తులు**



**హైదరాబాద్ :** నగర శివారులోని శేరిలింగంపల్లిలో అద్భుతం చోటు చేసుకుంది. భక్తులు ప్రసాదంగా సమర్పించిన పాలను అమ్మవారు తాగుతున్నారన్న ప్రచారంతో భక్తులు పోటెత్తారు. అదరుదైన, అద్భుతమైన ఘట్టాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మావారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మతల్లి దేవత భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నదని జరుగుతన్న ప్రచారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడాలో చోటుచేసుకుంది. మదీనాగూడా గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మవారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు స్వయంగా అమ్మవారికి చెంచాతో పాలు పట్టించారు. అమ్మవారు పాలను స్వీకరించినట్లు గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు పోచమ్మ తల్లి దేవాలయానికి బారులు తీరారు. ఉదయం నుండి అమ్మవారికి భక్తులు పాలు సమర్పిస్తూనే ఉన్నారు. ఈ అద్భుత ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తూ పూజలు చేస్తున్నారు.

# తండా మొత్తంగా విద్యుత్ షాక్

**కామారెడ్డి :** సాధారణంగా విద్యుత్ షాక్తో ఒకరిద్దరూ మృతిచెందుతున్న ఘటనలు మనం తరచూ చూస్తుటాం... కానీ గ్రామ పంచాయతీలోని ప్రతి ఇంటికీ విద్యుత్ షాక్ వచ్చిన ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలుగుట్ట తండాలో చోటు చేసుకుంది. గురువారం రాత్రి ఒక్కసారిగా తండాలోని అన్ని నివాసపు ఇళ్లకు విద్యుదాఘాతం అవ్వడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఒక్కసారిగా ప్రాణభయంతో ఇళ్ల నుంచి పరుగులు తీశారు. ముగ్గురు తండావాసులు ప్రమాదానికి గురికాగా వారిని ఆస్పత్రికి తరలించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని, ఏదో ఒక ఇంటికి కాకుండా గ్రామంలోని ప్రతి ఇంటికీ విద్యుత్ షాక్ రావడం అధికారుల అలసత్వానికి నిదర్శమని గ్రామస్థులు అన్నారు. అధికారుల తీరుపై వారు మండిపడ్డారు. కొండాపూర్ సబ్ స్టేషన్ను ముట్టడించి నిరసన తెలిపారు. దేవుడి దయతో తామంతా ప్రాణాలతో బయటపడ్డామని, ఒకవేళ తాము మరణించి ఉంటే తమ కుటుంబాల పరిస్థితి ఏంటని కొందరు... స్థానిక అధికారులను ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో తమ ఆగ్రహం చవిచూస్తారని గ్రామస్థులు హెచ్చరించారు.

# నిరుద్యోగ భారతంలో మరో అంకం

- ఐఐటీలో చదివిన వారికే ఉద్యోగాలు నిల్
- కేంద్రం తీరుతో కానరాని ఉద్యోగాలు




**న్యూఢిల్లీ :** దేశంలో నిరుద్యోగం పెరుగుతున్నా. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోలేక పోతున్నా బిజెపిలో అంతర్మథనం జరగడం లేదు. ఎందుకిలా అవు తుందో అన్న ఆలోచన చేయడం లేదు. పట్టాలు పట్టుకుని రోడ్డెక్కుతున్న నిరుద్యోగల సంఖ్య ఏటా కోట్లకు చేరుతోంది. తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఘతన వహించిన ప్రధాని మోడీ నిరుద్యోగం గురించి మాట్లాడడం లేదు. ఐఐటిల్లో చదివి పట్టాలు పుచ్చుకున్న వారికే ఉద్యోగాలకు దిక్కులేకుండా పోయింది. ఇక మిగతా కాలేజీల్లో చదివిన వారి సంగతి ఎలా ఉంటుందో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. దేశంలో విద్యా సంస్థల్లో ఐఐటిలకు ప్రత్యేక స్థానం ఉంది. ఐఐటిల్లో చదివిన వారికి మంచి ఉద్యోగాలు, లక్షల్లో వేతనాలు ఉంటాయని వింటుంటాం. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితులు వెలుగు చూస్తున్నాయి. దేశంలోని వివిధ ఐఐటిల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల్లో ఈ ఏడాది దాదాపు 38 శాతం మందికి క్యాంపస్ ఉద్యోగాలు దక్కలేదు. దేశంలో 61 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు దక్కలేదు. ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్సింగ్ సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ద్వారా సేకరించిన సమాచారంలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటి క్యాంపస్ ల్లో దాదాపు 8 వేల మంది అంటే 38 శాతం మందికి ఐఐటి విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని తేలింది. 2024లో 21,500 మంది విద్యార్థులు ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, కేవలం 13,400 మంది మాత్రమే ఉద్యోగాలు సాధించారు. మిగతా వారు 38 శాతం ఇంకా కొలువుల కోసం అన్వేషిస్తున్నట్లు వెల్లడైంది. రెండేళ్ల క్రితం నాటితో పోలిస్తే ఈ పరిస్థితి దాదాపు రెట్టింపు అయినట్లు ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పాత తొమ్మిది ఐఐటిల్లో ఈ ఏడాది 16,400 మంది విద్యార్థులు ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా, వారిలో 6,050 మందికి అంటే 37 శాతం మందికి ఇంకా ఉద్యోగాలు దక్కలేదు. కొత్త 14 ఐఐటిల్లో అయితే ఈ పరిస్థితి మరింత క్షీణించింది. 5,100 మంది ఉద్యోగాలు కోసం నమోదు చేసుకోగా, ఇంకా 2,040 మందికి కొలువులు రాలేదని తేలింది. గతేడాది ఖరగ్‌పూర్ ఐఐటిల్లో 33 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కలేదని ధీరజ్ సింగ్ పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో సంక్షోభ పరిస్థితుల కారణంగా ఇంకా ఉద్యోగాలు రాని విద్యార్థులు ఒత్తిడి, ఆందోళన, నిస్సహాయతతో ఉన్నారని ఆయన తెలిపారు. ఉద్యోగాలురాని విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావడం దేశంలోని అత్యుత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో అనిశ్చిత స్థితిని సూచిస్తుంది. దాదాపు 61 శాతం పోస్ట్‌గ్రాడ్యుయేట్‌లు ఇప్పటికీ చోటు చేసుకోలేదు. ఇది ప్రధాన కళాశాలలు, యువ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ సంక్షోభం నెలకొందని ధీరజ్ సింగ్ తెలిపారు. ఐటి ఢిల్లీలో గత ఐదేళ్లలో 22 శాతం మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కకపోగా, 2024కు వచ్చేసరికి 40 శాతం మందికి అదే పరిస్థితి ఎదురైంది. గత రెండేళ్లలో 600 మందికి ఉద్యోగాలు దక్కలేదు. 2022 నుంచి 2024 వరకు పాత తొమ్మిది ఐఐటిల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 1.2 రెట్లు పెరగ్గా, ఉద్యోగాలు సాధించనివారి సంఖ్య 2.1 రెట్లు పెరిగింది. అలాగే, నూతన ఐఐటిల్లో నమోదిత విద్యార్థుల సంఖ్య 1.3 రెట్లు పెరిగింది. కానీ ఉద్యోగాలు దక్కని విద్యార్థుల సంఖ్య కూడా 3.8 రెట్లు పెరిగింది. ఈ సంక్షోభం విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. ఈ ఏడాది ఆరుగురు ఐఐటి విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా, అనేక మంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇది పాలకుల నిర్లక్ష్యం, దూరదృష్టి లోపంగా చూడాలి. ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంలో మనం ఎందుకు విఫలం అవుతున్నామో అధ్యయనం చేయాలి.

# మల్లారెడ్డి చెరలో చెరువు శిఖం భూములు

- అక్రమంగా కట్టిన గోడలు కూల్చివేత
- ఆరోపణలు రావడంతో అధికారుల చర్య



**మేడ్చల్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారె డ్డికి మరో షాక్తగిలింది. షామీర్ పేట్ మండలంలోని బొమ్రాసిపేట్ పెద్ద చెరువు శిఖం భూముల్లో నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు కూల్చివేశారు. చెరువు ఎఫ్టీఎల్‌లో అక్రమ నిర్మాణాలు చేశారంటూ మల్లారెడ్డిపై ఫిర్యాదులు వచ్చాయి. దీంతో జేసీబీల సాయంతో చెరువులో నిర్మించిన ప్రహరీ గోడలను ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. అలాగే పెద్ద చెరువును ఆక్రమించి నిర్మించిన మరికొన్ని నిర్మాణాలను కూల్చివేశారు. కాగా నగర శివార్లలోని కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్ల గ్రామంలోని సుచిత్ర పరిధిలో సర్వేనంబరు 82, 83లలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఇతరుల మధ్య నెలకొన్న భూ వివాదం తెలిసిందే. అయితే రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదని మరో 15 మంది చెబుతున్నారు. కాగా నాలుగు రోజుల క్రితం సర్వే నెం.82లోని స్థలంలో మల్లారెడ్డి, ఆయన అల్లుడుకు.. మరో 15మంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమిని కొనుగోలు చేశామని, కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని 15మంది పేర్కొంటున్నారు. అయితే ఆ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకు పోలీసులు సర్దిచెప్పారు. అయితే మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని పోలీసులకు 15మంది సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ భూముల వివాదం ఇంకా కొనసాగుతోంది. ఈ విషయంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం మల్లారెడ్డి బాధితులు సమావేశం నిర్వహించారు. మరోసారి మల్లారెడ్డిపై బాధితులు సంచలన ఆరోపణలు చేశారు. పూలు, పాలు అమ్ముడే కాదు... మల్లారెడ్డి భూ కబ్జాలు కూడా చేస్తున్నాడు. పేట్ బషీరాబాద్‌లోని 82 సర్వే నంబర్‌లో ఎకరం 29 గుంటల కన్నా.. ఎక్కువ ఉంటే మీకు సారీ చెప్పి రాజకీయాల నుంచి వెళ్లిపోతానని మల్లారెడ్డి చెప్పాడని... కానీ మమ్ముల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. రెవెన్యూశాఖ అధికారులు ఆదివారం చేసిన సర్వేలో 82 సర్వే నంబర్‌లో మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలతో పాటు.. మాకు చెందిన 33 గుంటలు అందులో కలిసిపోయింది. మల్లారెడ్డికి చెందిన ఎకరం 29 గుంటలు వదిలేసి.. మా 33 గుంటలను మాకు పొజిషన్ ఇప్పించాలి. మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ముందే ఈ సర్వే జరిగింది. మల్లారెడ్డి మాట మీద నిలబడాలి' అని బాధితులు పేర్కొన్నారు.

# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

- భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన

**భద్రాచలం :** నర్సింగ్ విద్యార్థిని అనుమా నాస్పద మృతికి నిరసనగా భద్రాచలం పారా మె డికల్ కళాశాల వద్ద విద్యార్థులు, బంధువులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య గురువారం ఉదయం అపస్మారక స్థితిలో కి వెళ్లారు. కళాశాల ప్రాంగణంలో గాయాలతో పడి ఉన్న ఆమెను.. యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. విద్యార్థిని మృతితో పారా మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం బంధువులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి నుంచి ర్యాలీగా కళాశాల వద్దకు వచ్చారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు వచ్చిన ఛైర్మన్‌పై దాడికి విద్యార్థులు, బంధువులు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక నర్సింగ్ కళాశాల విద్యార్థిని కారుణ్య (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ నేపథ్యంలో ఆమె బంధువులు.. కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని.. డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. గురువారం కళాశాలలో కారుణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లింది. విషయాన్ని గమనించిన యాజమాన్యం.. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించింది. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ.. సాయంత్రం మరణించింది.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్

- కేరళ యువకుడి మృతితో రట్టు
- సూత్రధారి ప్రైవేట్ డాక్టర్‌గా గుర్తింపు

**హైదరాబాద్ :** నగరంలో మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది. కేరళకు చెందిన యువకుడి మృతితో ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కీలక సూత్రధారి హైదరాబాద్‌కుచెందిన వైద్యుడిగా గుర్తించారు. కొంతకాలంగా పేదలకు డబ్బు ఆశ చూపి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేస్తూ దందా సాగిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకుడు మృతిచెందడంతో ఈ వ్యవహారం బయటకొచ్చింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. కేరళలో ఓ యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి ఈ మధ్యనే కిడ్నీ మార్పిడి చేయించుకున్నాడని, అందుకు దళారులు రూ.20లక్షలు ఆశ చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సబిన్ అనే దళారిని కోచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకుని విచారించారు. కీలక సూత్రధారులు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్, మరో ముగ్గురు కలిసి దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. యువకుడిని ఇరాన్ తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేశారని, రూ.20లక్షలు ఇస్తామని చెప్పి రూ.6లక్షలే ఇచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా కేరళ పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40మంది యువకులను ఇరాన్ దేశం తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువమంది పేదలే ఉన్నట్లు వారు తెలిపారు. నగరానికి చెందిన ఒక వైద్యుడితోపాటు మరో ఇద్దరు దళారుల కోసం కేరళ పోలీసులు వెతుకుతున్నారు. కేరళలోని ఎర్నాకులం కేంద్రంగా వ్యవహారం నడుపుతున్నారని, పేదలకు నగదు ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని కేరళ పోలీసులు పేర్కొన్నారు



# ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

**తిరుమల తరహాలో అందుబాటులోకి..**

**యాదాద్రి :** తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుం ఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రిలో ఆలయనిర్మాణం, మాఢవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది. తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శుభవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లను ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది. వీఐపీ, వీవీఐపీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల సిఫార్సులపై వచ్చే భక్తులకు 300 రూపాయల టికెట్‌తో బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ.150 చెల్లించి శీఘ్రదర్శనం ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అన్ని సేవలను ఆన్ లైన్ అందుబాటులోకి దేవస్థానం తీసుకువచ్చింది.

# కేరళలో బర్డ్ ఫ్లూ కలవరం

**పెంపుడు పక్షులను చంపాలని నిర్ణయం**

**తిరువనంతపురం :** బర్డ్ ఫ్లూ కలవరం కేరళను వణికిస్తోంది. మానర్కాడ్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాంతీయ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూ చాలా వేగంగా వ్యాప్తి చెందినట్లు జిల్లా అధికారు లు ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు కోళ్ల ఫారాలు ఉన్న ఒక కి.మీ పరిధిలో ఉన్న పెంపు డు పక్షులను వెంటనే చంపాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలోని కోడి, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్టీ ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం ప్రస్తుతం నిషేధించింది. ఫ్లూ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైరస్‌ను నిర్వీర్యం చేసేందుకు రసాయనాలు స్ప్రే చేస్తున్నారు. కోళ్ల ఫారం నుంచి 1 నుంచి 10 కి.మీ మేర పరిధిని రెడ్ జోన్‌గా ప్రకటించామని అధికారులు పేర్కొన్నారు. కొట్టాయం జిల్లాలో చికెన్, బాతు, పిట్ట, ఇతర పక్షుల పౌల్టీ ఉత్పత్తుల అమ్మకం, దిగుమతిపై అధికారులు నిషేధం విధించారు.

www.prajanaava.in

హైదరాబాద్
శనివారం, మే 25, 2024

ప్రజా నావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ఫైనల్లో హైదరాబాద్



హెట్‌మెయర్ (4)ను అభిషేక్ బౌల్డ్ చేయడంతో ఆ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. పావెల్ (6)ను నటరాజన్ పెవిలియన్ చేర్చడంతో రాయల్స్ ఓటమి ఖారారైంది. ఆఖర్లో జురెల్ మెరుపులు మెరిపించినా అతడి పోరాటం రాయల్స్‌ను గట్టెక్కించలేకపోయింది.

## స్పిన్ ఉచ్చులో రాజస్థాన్ చిత్తు

- క్వాలిఫయర్-2లో ఘనవిజయం
- షాబాజ్, అభిషేక్ స్పిన్‌తో రాయల్స్ 'ఖేల్'ఖతం
- రాణించిన క్లాసెన్, త్రిపాఠి

**చెన్నై:** ఐపీఎల్-17లో సంచలన విజయాలతో ప్లేఆఫ్స్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కీలకమైన 'క్వాలిఫయర్-2'లో భాగంగా చెపాక్ వేదికగా శుక్రవారం రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్‌లో 36 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆదివారం అమీతుమీకి సిద్ధమైంది. బ్యాటింగ్‌లో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయకపోయినా స్పిన్‌కు అనుకూలించే చిదంబరం స్టేడియంలో రాజస్థాన్‌ను తిప్పేసింది. షాబాజ్ అహ్మద్ (3/23), అభిషేక్ శర్మ (2/24) స్పిన్ మాయాజాలానికి రాయల్స్ దాసోహమైంది. హైదరాబాద్ నిర్దేశించిన 176 పరుగుల ఛేదనలో శాంసన్ సేన.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 139 పరుగులకే పరిమితమైంది. ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 56 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) ఒంటరిపోరాటం చేశాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. హెన్రిచ్ క్లాసెన్ (34 బంతుల్లో 50, 4 సిక్సర్లు), రాహుల్ త్రిపాఠి (15 బంతుల్లో 37, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించడంతో 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. షాబాజ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' దక్కింది. కోల్‌కతాతో క్వాలిఫయర్-1 మాదిరిగానే రాజస్థాన్‌తోనూ ఎస్ఆర్‌హెచ్‌కు శుభారంభం దక్కలేదు. బౌల్ట్ తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ(12)ను ఔట్ చేసి హైదరాబాద్‌కు షాకిచ్చాడు. కానీ వన్ డౌన్‌లో వచ్చిన రాహుల్ త్రిపాఠి ధాటిగా ఆడాడు. మరో ఎండ్‌లో హెడ్ ఉన్నప్పటికీ త్రిపాఠి.. అశ్విన్ 4వ ఓవర్లో 4,4,6తో రెచ్చిపోయాడు. బౌల్ట్ 5వ ఓవర్లోనూ 6,4 బాదడంతో అతడు వ్యూహం మార్చి స్లో బౌన్సర్‌గా వేసిన మూడో బంతిని థర్డ్ మ్యాన్ దిశగా ఆడగా.. అక్కడే ఉన్న చాహల్ క్యాచ్ పట్టడంతో త్రిపాఠి కథ ముగిసింది. మార్క్మ్ (1) సైతం ఇదే ఓవర్లో చివరి బంతికి షార్ట్ థర్డ్ మ్యాన్ వద్దే చాహల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ట్రావిస్ హెడ్ (28 బంతుల్లో 34, 3 ఫోర్లు, 1 సిక్స్) గేర్ మార్చే దిశగా సాగుతుండగా శాంసన్.. త్రిపాఠిని ఔట్ చేయడంలో పాటించిన వ్యూహాన్నే ఇక్కడా అమలుచేశాడు. 10వ ఓవర్లో సందీప్ శర్మతో స్లో బంతిని వేయించి టెంప్ట్ చేశాడు. ఆఖరు బంతికి షార్ట్ థర్డ్ మ్యాన్ దిశగా ఆడబోయి అక్కడే ఉన్న అశ్విన్‌కు క్యాచ్ ఇచ్చి నిరాశగా వెనుదిరిగాడు. నితీశ్ రెడ్డి (5) సైతం ఇదే వ్యూహంలో చిక్కి విలవిల్లాడాడు.99 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన హైదరాబాద్‌ను క్లాసెన్ ఆదుకున్నాడు. ఆరంభంలో ధాటిగానే అతడు తర్వాత వచ్చినవాళ్లు వచ్చినట్టు డగౌట్‌కు వెళుతుండటంతో అతడు నెమ్మదించాడు. చాహల్‌ను లక్ష్యంగా చేసుకుని చూడచక్కని సిక్సర్లు బాదిన క్లాసెన్.. బౌల్ట్ 18వ ఓవర్లో సింగిల్ తీసి 33 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. కానీ సందీప్ శర్మ 19వ ఓవర్లో తొలి బంతికే క్లీన్ బౌల్డ్ అయ్యాడు. క్లాసెన్ పోరాటంతో హైదరాబాద్ పోరాడే స్కోరును సాధించింది.

### రాయల్స్‌ను తిప్పేసిన స్పిన్నర్లు

ఛేదనను రాజస్థాన్ నెమ్మదిగానే ఆరంభించింది. క్రీజులో నిలిచేందుకు తంటాలుపడ్డ ఓపెనర్ టామ్ కోహ్లర్ (10)ను కమిన్స్ 4వ ఓవర్లో ఔట్ చేసి సన్‌రైజర్స్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. కానీ సారథి సంజూ శాంసన్ (10) తో జతకలిసిన జైస్వాల్.. భువీ వేసిన 6వ ఓవర్లో 6,4,4,4తో దంచి స్కోరు వేగాన్ని పెంచే యత్నం చేశాడు. పవర్ ప్లే గా ముగియగానే 8వ ఓవర్లోనే కమిన్స్.. లెఫ్టార్మ్ స్పిన్నర్లు షాబాజ్, అభిషేక్‌ను రంగంలోకి దించి రాయల్స్‌ను మడతపెట్టేశాడు. షాబాజ్ వేసిన 8వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన జైస్వాల్.. లాంగాఫ్ వద్ద సమద్‌కు క్యాచ్ ఇచ్చాడు. అభిషేక్ 9వ ఓవర్లో శాంసన్ కూడా పుల్‌షాట్ ఆడబోయి లాంగాన్ వద్ద మార్క్మ్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేరాడు. స్పిన్నర్లు వికెట్లు తీయడంతో పాటు పరుగులను నియంత్రించడంతో ఒత్తిడికి గురైన పరాగ్ (6).. షాబాజ్ 12వ ఓవర్లో అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఇదే ఓవర్లో నాలుగో బంతికి అశ్విన్ డకౌట్ అయ్యాడు. రాజస్థాన్ భారీ ఆశలు పెట్టుకున్న

# బంగ్లా ఎంపీ హత్యలో హనీట్రాప్

### వలపువలలోకి లాగి క్రూరంగా హత్య
### సన్నిహితంగా ఉంటూనే హత్యకు సహకారం
### అక్రమ వలసదారుడిని అరెస్టు చేసిన కోల్‌కతా పోలీసులు

**కోల్‌కతా, మే 24:** చికిత్స కోసం పశ్చిమ బెంగాల్‌కు వచ్చి హత్యకు గురైన బంగ్లాదేశ్ ఎంపీ మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్ కేసులో మరిన్ని దారుణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ మహిళతో ఆయనను వలపు వలలోకి లాగి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఓ అక్రమ వలసదారుడిని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. హత్య అనంతరం మృతదేహాన్ని అదృశ్యం చేసేందుకు నిందితులు దారుణంగా ప్రవర్తించారని తెలుస్తోంది. దానిపై చర్మాన్ని ఒలిచి.. ముక్కలుగా నరికినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్వర్ హత్య కేసులో సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. అమెరికాలో నివసించే ఓ మిత్రుడు అద్దెకు తీసుకున్న టౌన్‌హాల్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లిన ఆయన.. ఆ తర్వాత తిరిగిరాలేదని గుర్తించారు. బంగ్లా ఎంపీని ఓ మహిళతో హనీట్రాప్ చేయించి ఆ అపార్ట్‌మెంట్‌లోకి రప్పించి ఉంటారని ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి స్నేహితుడికి ఆ మహిళ సన్నిహితురాలే. ఫ్లాట్‌లోకి వెళ్లగానే ఆయనను హత్య చేసి ఉంటారని అనుమానిస్తున్నాం అని బెంగాల్ సీఐడీ అధికారి ఒకరు వెల్లడిరచారు. ఇప్పటి వరకు ఉన్న ఆధారాలను పరిశీలిస్తే ఎంపీని గొంతునులిమి చంపినట్లు తెలుస్తోందని పోలీసులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆయన మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఉంటారని భావిస్తున్నారు. ఆయన చర్మాన్ని వేరు చేశారు. దుర్వాసన రాకుండా ఉండేందుకు శరీర భాగాలకు పసుపు కలిపి పెట్టినట్లుగా అనిపిస్తోంది. కొన్ని భాగాలను ఫ్రిజ్‌లో పెట్టినట్లు ప్రాథమికంగా నిర్ధరించాం. అక్కడి నుంచి నమూనాలను సేకరించాం. ఎంపీ శరీర భాగాలను ఎ÷%-%లాస్టిక్ బ్యాగుల్లో తీసుకుని వివిధ ప్రదేశాల్లో పడేసి ఉంటారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు ముంబయిలో అరెస్టు చేశారు. ఈ ఘోరంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. ఎంపీని హత్య చేసి ఆయన మృతదేహాన్ని గుర్తించడానికి వీల్లేకుండా ఛిద్రం చేసినట్లు నిందితుడు హవల్దార్ అంగీకరించాడు. ఈ ఘటన వెనుక ప్రధాన సూత్రధారి బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరుజమాన్ అని బయటపెట్టాడు. అతడి ఆదేశాలతోనే తాను ఈ పనిచేసినట్లు విచారణలో చెప్పాడు' అని సీఐడీ వర్గాలు వెల్లడిరచాయి. మహమ్మద్ అనర్ మే 12న కోల్‌కతా శివారులో ఉన్న తన స్నేహితుడి ఇంట్లో బస చేశారు. ఆ మరుసటి రోజు పని ఉందని బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. ఎంపీ కోసం పోలీసులు విస్తృతంగా గాలించగా.. వారం తర్వాత హత్య విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని బంగ్లా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినా.. ఇంతవరకు మృతదేహం దొరకలేదు.

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై భూకబ్జా కేసు

### బాధితుడి ఫిర్యాదుతో చేవెళ్లలో పలు సెక్షన్ల కింద నమోదు



**వికారాబాద్, మే 24 :** భారాస మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిపై చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భూ కబ్జా చేసి, అనుచరులతో బెదిరించారని సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు.. జీవన్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 32, 35, 36, 38లో 20 ఎకరాల 20గుంటల భూమిని సామ దామోదర్‌రెడ్డి కొనుగోలు చేశారు. అతని తండ్రి పరమ్‌రెడ్డి పేరుతో ఫంక్షన్ హాల్ నిర్మించారు. 2023లో జీవన్‌రెడ్డి, అతని అనుచరులు ఫంక్షన్ హాల్ కూల్చివేసి మరో భవనం నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయం తెలిసి అక్కడకు వెళ్లిన తమను బెదిరించారని, బిహార్, పంజాబ్‌కి చెందిన గ్యాంగ్‌ను వాచ్‌మెన్‌లుగా పెట్టుకున్నారని తెలిపారు. రెండ్రోజుల క్రితం తమ భూమిలోకి వెళితే.. మారణాయుధాలతో బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశారని చేవెళ్ల పీఎస్‌లో దామోదర్ రెడ్డి అనే వ్యక్తి శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎర్లపల్లిలో 20 ఎకరాల 20 గుంటల భూమిని 2022లో కొనుగోలు చేశానని బాధితుడు చెబుతున్నాడు. అయితే సర్వేనెంబర్ 32, 35, 36, 38లో ఓ ఫంక్షన్ హాల్‌ను గతంలో నిర్మించుకున్నానని, తన భూమి పక్కనే జీవన్ రెడ్డి భూమి ఉందని చెప్పాడు. 2023లో ఫంక్షన్ హాల్‌ని పడగొట్టి జీవన్‌రెడ్డి తన భూమిని కబ్జా చేశాడని సదరు బాధితుడు ఆరోపిస్తున్నాడు. కబ్జా చేసిన భూమికి రక్షణగా పంజాబ్ గ్యాంగ్‌ను జీవన్ రెడ్డి పెట్టి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన భూమిని తనకు ఇవ్వాలని అడిగితే పంజాబ్ గ్యాంగ్‌తో మారణాయుధాలతో దాడి చేసి భయాభ్రాంతులకు గురి చేశారని సదరు బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. తన భూమిని జీవన్‌రెడ్డి నుంచి విడిపించాలని చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, జీవన్‌రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని సదరు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులపై ఆరు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. TELTEL02116